

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం,10 మే 2025

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

8 పేజీలు

# ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మకమైన ఆపరేషన్

**- నాయకత్వం వహించిన ప్రధాని మోడీకి అభినందనలు**

**- భారత జవానులకు సెల్యూట్ : మంత్రి పార్ధసారధి**

**నూజివీడు,మేజర్‌న్యూస్:** పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత త్రివిధ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సాహసోపేత చర్యగా నిలిచిందని రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పేర్కొన్నారు. శుక్రవారం నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ పహల్గామ్ లో పర్యాటకుల మీద దాడి చేసి 26 మంది మరణానికి కారణమైన ఉగ్రవాదులకు సంబంధించి పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోనీ శిబిరాలపైన ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, నావికాదళం,వైమానిక దళం సమన్వయంతో ఖచ్చితమైన దాడులు చేసిందని అన్నారు. ఉగ్రవాద సంస్థ జైష్ ఏమొహమ్మద్ ప్రధాన కార్యాలయాన్ని,వారి శిబిరాలను ధ్వంసం చేశాయన్నారు.భారత జవానులు చేసిన పోరాటం చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిందని,సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. భారత దేశం ఉగ్రవాదంపై ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో మరోసారి స్పష్టం చేశాయని అన్నారు. భారత సైనికులు ధైర్య సహసాలు యువతకు దేశభక్తిని మరింత పెంచాయన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యల వల్ల అభివృద్ధి చెందిన



దేశాల కంటే మన ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగ్గా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం త్రివిధ దళ అధిపతిలతో కలసి ఎటువంటి నిర్ణయం తీసుకున్నను వారికి మనమంతా బాసటగా నిలవాలని మంత్రి పార్ధసారధి అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బచ్చు స్మరణ్ రాజ్,అర్బన్ హౌసింగుయస్ఇ యం.కృష్ణయ్య,హౌసింగు పిడి జి.సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు ,జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందాల్సిందే..

**- రోగుల విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదు**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందాల్సిందేనని,ఈ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు వైద్యాధికారులను ఆదేశించారు. ఏలూరులో శుక్రవారం ప్రభుత్వ వైద్యకళాశాల భవనాల నిర్మాణ పనులను పరిశీలించేందుకు ఏలూరు విచ్చేసిన స్పెషల్ సీఎస్ కృష్ణబాబును ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) కలిసి ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యులు,వైద్య సిబ్బంది కొరత, వైద్య పరికరాల కొరత కారణంగా పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ కృష్ణబాబు మాట్లాడుతూ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు ఖచ్చితంగా అందాల్సిందేనన్నారు.అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీలు నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌ని కృష్ణబాబు ఆదేశించారు. ఏలూరు జిల్లా ప్రభుత్వ ప్రధానఆసుపత్రిలో ఎన్టీఆర్‌వైద్యసేవద్వారా అధికంగా శస్త్ర చికిత్సలు జరిగేలా వైద్యులు చూడాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని, సిసి కెమెరాల ద్వారా వైద్య సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను స్పెషల్‌సీఎస్. ఆదేశించారు. జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి,రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డా.నరసింహం, సహాయ సంచాలకులు వెంకటేష్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.మాలిని,డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్‌అంబరీష్, ఎస్సి కార్పొరేషన్ ఈడిముక్కంటి,వైద్యారోగ్యశాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్, ఎస్ఈ బలరాంరెడ్డి, ఈఈ రాజబాబు, ఏలూరు తహసీల్దార్ శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు

**- అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం**

**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శుక్రవారం గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణకు ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి హై పవర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మూడు వర్గాలుగా పంచాయతీ ఆస్తులను వర్గీకరించడం జరిగిందని, ఆస్తుల రక్షణకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఆక్రమణల గుర్తింపు మరియు తొలగింపు పురోగతిని సమీక్షించడానికి హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లా స్థాయి హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేటగిరి "ఏ" లో స్వంతం,భూ సేకరణలోని ఆస్తులకు సంబంధించిన సాధారణ రోడ్లు ,డ్రెయిన్లు, పశువుల పౌండ్లు, పశువుల షెడ్లు, సాధారణ మార్కెట్ ప్రాంతాలు, లేఅవుట్లలో 10శాతం ఖాళీ స్థలాలు, ఉన్న పార్కులు, గ్రామ

- తరువాయి 2లో..

# ఉగ్రదాడి మృతుడు మధుసూదన్





**- కుటుంబానికి కేంద్ర మంత్రి వర్మ పరామర్శ**

**- తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్ట్ ద్వారా రూ.5 లక్షలు సహాయం**

**కావలి/భీమవరం,మేజర్‌న్యూస్ :** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మధుసూదన్ కుటుంబాన్ని శుక్రవారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పరామర్శించారు. కావలిలో మధుసూదన్ నివాసానికి స్థానిక బిజెపి నాయకులతో కలిసి వెళ్లిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మధుసూదన్ తల్లిదండ్రులు,భార్య కామాక్షి ప్రసన్న ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఉగ్రదాడి జరిగిన తీరును కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కు కామాక్షి ప్రసన్న వివరించారు. ఇటీవల తమకు తెలిసిన వాళ్ళు చాలామంది కాశ్మీర్ వెళ్లి వచ్చారని, ప్రధాని మోడీ చాలా గొప్ప నాయకుడని ఆయన తీసుకునే నిర్ణయాలకు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవవలసిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కేవలం మతం అడిగి ఈ దారుణానికి ఉగ్రవాదులు పాల్పడ్డారని ఆమె వాపోయారు. మధుసూదన్ పిల్లల చదువులు,

- తరువాయి 2లో..

# వసతి గృహాల్లోని విద్యార్థులను స్వంత బిడ్డల్లాగ చూసుకోవాలి





**– భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి : న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ శనివారపేట లోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. శుక్రవారం వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి మాట్లాడుతూ పిల్లలకు సంరక్షణ,వైద్యం,విద్య,శిక్షణ అభివృద్ధి ,పునరావాసం కోసం ఈ గృహాన్ని ఏర్పాటు చేశారని ప్రతి నెల ఈ వసతి గృహాన్ని సందర్శించి బాలలకు అందుతున్న సేవలు,సౌకర్యాలపై విచారించాల్సి ఉందన్నారు. అందులో భాగంగా ఈరోజు వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని,అలాగే అబ్జర్వేషన్ హోమ్‌లో ఉన్న బాలలకు అనగా చట్టంతో విభేదించిన బాలలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం పైన వసతులపైన అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. బెయిల్ గ్రాంటు అయి పూచీ కత్తి పెట్టుకోలేని బాలలకు ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాల్సి ఉందని తెలియజేశారు. వసతి గృహంలో బాలురకు వేసవి సెలవులలో నైపుణ్యాన్ని పెంపొందించు కోవడానికి సాంకేతిక విద్యను బోధించాలని వసతిగృహ అధికారులకు ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ అధికారి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని రైలు ఢీకొని యువకుడి మృతి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రైలు పట్టాలపై బహిర్భూమికి వెళ్తున్న యువకుడిని గుర్తు తెలియని రైలు బండి ఢీకొనగా అతను ఘటనా స్థలంలోనే శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడు కొవ్వలి ప్రాం తానికి చెందిన ప్రవీణ్ (20)గా రైల్వే పోలీసులు గుర్తించారు. పవర్ పేట ప్రాంతంలో ఓ మెకానిక్ షెడ్డులో మెకానిక్ గా పనిచేస్తూ తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్నాడు. ఈ ఘటనపై రైల్వే ఎస్ఐ పి సైమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు ఢీకొని వృద్ధుడు మృతి



ఏలూరు,మేజర్‌న్యూస్ : జాతీయ రహదారిలోని బొమ్ములూరు వద్ద రోడ్డు దాటుతున్న వృద్ధుడిని గుర్తు తెలియని కారు ఢీకొనడంతో అతను చికిత్స పొందుతూ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం చేసుకుంది. బొమ్మలూరు ప్రాంతానికి చెందిన ముదునూరి రామకృష్ణరాజు(60)గా మృతుడిని పోలీసులు గుర్తించారు.

## భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో మాక్ డ్రిల్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్, భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎస్.యానాంలో పోలీసు, రెవెన్యూ, మెరైన్ మరియు వేదాంత కంపెనీ అధికారులతో మాక్ డ్రిల్ శుక్రవారం జరిగింది. ప్రజల భద్రతపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. డా. బి.ఆర్.అ ంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం సంఘ విద్రోహ చర్యలను అడ్డుకోవడం, శాంతిభద్రతలు కాపాడటం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం ఈ డ్రిల్ యొక్క ప్రధాన లక్ష్యం అని రూరల్ సీఐ ప్రశాంత్ అన్నారు. అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు, అనుమానాస్పద వస్తువులు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, సైరన్ మోగినప్పుడు ఎలా స్పందించాలి అనే విషయాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు, ఇతర శాఖల సమన్వయంతో చేపట్టే చర్యలను వివరించారు. ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. ఈ మాక్ డ్రిల్‌లో ఎస్ఐ ఉప్పలగుప్తం, రెవెన్యూ అధికారులు, వేదాంత కంపెనీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నెగ్గిపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడిగా బాలాజీ రెడ్డి,సెక్రటరీగా వెంకట రమణ

**పెనుమంత్ర,మేజర్ న్యూస్ :** మండలంలో నెగ్గిపూడి గ్రామంలోని టిడిపి గ్రామ అధ్యక్షుడిగా చిర్ల బాలాజీ రెడ్డి, సెక్రెటరీగా కట్టా వెంకట రమణ కుమార్ ఎన్నికయ్యారు వీరికి నెగ్గిపూడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెలగల మల్లికార్జున రెడ్డి, కడలి సుబ్రహ్మణ్యం.

గుబ్బల వెంకటేశ్వరరావు, బొబ్బిలి నాగేశ్వరరావు, కడలి పరమేశ్వరి వెంకటేశ్వరరావు, షేక్ బాబ్జి, షేక్ ఆలీ, పాల రామకృష్ణ , తోలేటి రాంబాబు, కీర్తి చైతన్య తదితర నాయకులు అందరూ శుభాకాంక్షలు తెలియజేసారు.





# రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రక్తదానం







**నరసాపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాలకొల్లు నర్సాపురానికి చెందిన వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.

అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కంభంపాటి బి ఆర్ శర్మ, రెడ్ క్రాస్ సమన్వయకర్త యనమల సతీష్ పర్యవేక్షించారు.

## పంచాయతీ ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు

మొదటిపేజి తరువాయి

పంచాయతీలు కొనుగోలు చేసిన భూములు ఉంటాయని, కేటగిరి "బి"లో బహుమతులు, విరాళాలు, గ్రామ పంచాయతీలకు భూముల బదిలీ ద్వారా వచ్చినవి ఉంటాయని, అలాగే కేటగిరీ "సి" లో గ్రామ పంచాయతీలతో కూడినవి అనగా అన్ని ప్రభుత్వ వాటర్ వర్క్స్, అన్ని ప్రభుత్వ కోర్సులు, స్ప్రింగ్‌లు, రిజర్వాయర్‌లు, ట్యాంకులు, సిస్టర్న్‌లు, ఫౌంటైన్‌లు, బావులు, స్టాండ్ పైపులు ,ఇతర నీటి పనులు (ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 80 ప్రకారం) మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, ట్యాంక్ బండ్‌లు,అన్ని నీటి వనరులు,పోరంబోకులు (మేత భూములు నూర్పిడి అంతస్తులు) దహనం,శ్మశాన వాటికలు, పశువుల స్టాండ్‌లు, బండి స్టాండ్‌లుగా వర్గీకరించడం జరిగిందన్నారు. కేటగిరీలు ఎ,బి కింద గుర్తించబడిన భూములకు సంబంధించిన భూముల రక్షణ బాధ్యత గ్రామ పంచాయతీపై మాత్రమే ఉంటుందని, కేటగిరీ 'సి' భూములకు సంబంధించిన భూముల రక్షణ గ్రామ పంచాయతీకి మాత్రమే కాకుండా రెవెన్యూ శాఖకు కూడా ఉంటుందని స్పష్టం చేశారు. భూమి జాబితా వివరాలను పొందిన తర్వాత పంచాయతీ కార్యదర్శి గ్రామ సభను సమావేశపరిచి సమాచారాన్ని ధ్రువీకరించాలన్నారు. తరువాత గ్రామ పంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, భూమి జాబితా వివరాలను చర్చించి, తీర్మానం చేయడం ద్వారా ఆమోదించాలని తెలిపారు. పంచాయతీ ఆస్తుల ఆక్రమణపై శాశ్వత రిజిస్టర్‌ను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని, దానిని సంవత్సరంలో కనీసం రెండుసార్లు గ్రామసభ,గ్రామ పంచాయతీ సమావేశాలలో ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా అడిషనల్ ఎస్.పి వి.భీమారావు,జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ,ఆర్ అండ్ బి ఎస్.ఇఎ.శ్రీనివాస్,ఇరిగేషన్ ఎస్.ఇపి.నాగార్జున రావు,జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కె.ఎస్.ఎస్.శ్రీనివాసరావు,జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి బి.రవికాంత్,జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి మృతుడు మధుసూదన్

మొదటిపేజి తరువాయి

ఆర్థిక పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.

అనంతరం మీడియా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కుటుంబానికి తన తండ్రి పేరు మీద భీమవరంలో ఏర్పాటు చేసిన భూపతిరాజు సూర్యనారాయణ రాజు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 లక్షల రూపాయలు అందజేయనున్నట్లు ప్రకటించారు. మధుసూదన్ కుమార్తె బెంగళూరులో ఇంజనీరింగ్ చదివేందుకు కాలేజీ సీటును ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దేశ రక్షణకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆర్టికల్ 370,35ఎ రద్దు,జమ్ము కాశ్మీర్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం వల్ల కాశ్మీర్ కు పర్యాటకుల తాకిడి బాగా పెరిగి స్థానికులకు పర్యాటక రంగంపై ఆదాయం వస్తున్న తరుణంలో దురుద్దేశంతో ఉగ్రవాదులు కాశ్మీర్‌లో పర్యాటకులపై దాడికి పాల్పడ్డారని అన్నారు. పర్యాటకులలో అభద్రతాభావం కల్పించాలనే కారణంగానే మతం అడిగి మరి ఉగ్రవాదులు 26 మందిని కాల్చి చంపారని అన్నారు.ప్రధాని మోడీ నాయకత్వంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భార్య వెంకటేశ్వరి దేవి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, నెల్లూరు జిల్లా బిజెపి అధ్యక్షులు వంశి రెడ్డి, పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంపీ సతీష్‌బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన రంగరాయ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక రంగ రాయ వైద్యాకళాశాల ప్రిన్సిపాల్‌గా నూత నంగా బాధ్యతలు చేప ట్టిన డా.విష్ణువర్ధన్ శుక్రవారం ఉదయం రాజ్య సభ సభ్యులు సానా సతీ ష్‌బాబు కార్యాల య ంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

# నోవా కాలేజీ విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ఇవ్వని యాజమాన్యం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం పట్టణం సుందరయ్య ప్రజా సంఘాలకార్యాలయంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ అధ్యక్షత వహించగా డివైఎఫ్ఐ జిల్లాకార్యదర్శి సూర్యకిరణ్ మాట్లాడుతూ ఇటీవల జంగారెడ్డిగూడెం మండలం వేగవరం గ్రామం పరిధిలో ఉన్నటువంటినోవా కాలేజీ విద్యార్థులు డీఎస్సీ, సంబంధిత దరఖాస్తులకై సర్టిఫికెట్లు వెళ్లి అడగగా నోవా కాలేజీ యాజమాన్యం ఇష్టానుసారం ప్రవర్తించారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన విద్యార్థులకు సోమవారం తమ సర్టిఫికెట్లు అందిస్తామని వాగ్దానం ఇచ్చారని విద్యార్థులు చెబుతున్నారు. అలాగే అసలు తమ సర్టిఫికెట్లు యాజమాన్యం దగ్గర ఉన్నాయా లేదా అంటూ చింతిస్తున్న విద్యార్థులను సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తమ సర్టిఫికెట్లు తాముకు ఇప్పించాలని విద్యార్థుల పట్ల నిరుంకుసత్వంగా వ్యవహరించిన నోవా కాలేజీ యాజమాన్యంపై ప్రభుత్వం సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు . అలాగే జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉన్నటువంటి విద్యా సంస్థలు కొంతమంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఇబ్బందులు పెడుతున్నాయని వాటిపై సంబంధిత విద్య అధికారులు స్పందించి అటువంటి చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలను పర్మిషన్స్ రద్దు చేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీఓ , జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల పట్ల కాలేజీ యాజమాన్యం ఇటువంటి విద్యార్థుల ఇబ్బందులు పడే తటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్ పి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ నాయక్



**కైకలూరు,మేజర్ న్యూస్ :** దేశ రక్షణలో వీర మరణం పొంది భారతమాత నుదిటిన అద్దిన సింధూరం వీర జవాన్ మురళీ నాయక్‌కు నివాళులు అర్పించిన కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొడ్డు నోబుల్, దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ తెలిపారు. భారత్ పాక్ మధ్య ఉద్రిక్తత వల్ల యుద్ధ భూమిలో పోరాడుతూ వీర మరణం పొందిన తెలుగు బిడ్డ దేశ రక్షణలో భరతమాత ఋణం తీర్చుకున్న నిజమైన దేశభక్తుడు, భారత త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా నిలబెట్టేందుకు ఆయన చూపిన ధైర్యం సాహసం త్యాగం మరిచిపోలేనిది. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరపున ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దేవుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. వీర సైనికుడు మృతికి మన హృదయాలు వేదన చెందుతున్నా, ఆయన దేశభక్తి, ధైర్యం, త్యాగం, సమర్పణ భారత యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని నోబుల్ తెలిపారు.

# ఏకాభిప్రాయంతోనే వైసిపి గ్రామ కమిటీల ఎన్నిక



**యలమంచిలి, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల గోపి నేతృత్వంలో ఆయా గ్రామాల పెద్దలందరి అభిప్రాయంతోనే నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు వైసిపి మండల అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు తెలిపారు. మండలంలోని కొంతేరు గ్రామంలో శుక్రవారం స్టాలిన్ పర్యటించి నూతన కమిటీ ఎంపికకు సంబంధించి గ్రామ పెద్దల అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కుక్కల రామకృష్ణ,కానుకొలను చిట్టిబాబు జల్లి శాంతరావు, కొయ్య నాగేశ్వరావు,జోగి రాజేష్,,తెన్నేటి అలెగ్జాండర్, బందెల జార్జి, గొట్టుముక్కల జగజ్జీవన్ రావు, సీనియర్ నాయకులు వినుకొండ రవి నిమ్మకాయల రామకృష్ణ పోలుకొండ ఏరియా, దుర్గాప్రసాద్,ఏనుగుపల్లి చంద్రారావు,చల్లారావు, చిల్లే రాజు,జక్కం శెట్టి శ్రీనివాస్ ఇంచార్జ్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస రావు ,చంద మల్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కిషోరి వికాసం పై సమావేశం



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో కిషోర్ వికాసం (రెండు ) భాగంగా కిషోర్ బాలికలకు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సిడిపిఓ లక్ష్మి కుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండాలని మగవారికి 21 సంవత్సరాలు ఉండాలని ఆ తర్వాతనే వారికి వివాహం చేయాలని ఈ చట్టానికి విరుద్ధంగా వివాహం జరిగితే 2 సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని అలాగే బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లుకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా ప్రభాకర్ రావు బాధ్యతలు స్వీకారం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పెనుమంట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంఎస్ ప్రభాకర్ రావు శుక్రవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాళ్ల మండల పరిషత్ పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ పై ఎంపీడీవోగా ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు అత్తిలి ఎంపీడీవో శామ్యూల్ ఇన్చార్జిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యాలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.

# గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత





## - ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి,మేజర్‌న్యూస్:** గ్రామాలలో పూర్తిపరిశుభ్ర వాతావరణం నెలకోల్పే దిశగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలనీ గ్రామపంచాయతీ, సచివాలయ అధికారులకు, సిబ్బందికి , కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. వేగివాడ గ్రామంలోని బీసీ కాలనీలో శుక్రవారం ఉదయం స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు.గ్రామంలో ఉన్న రోడ్లను డ్రైనేజీలను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా అధ్వానంగా ఉన్నరోడ్లపై సత్వరమే గ్రావెల్ ఏర్పాటుచేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, అధ్వానంగా ఉన్న మురుగు నీటి డ్రెయినేజీ ల విషయంలో కూడా మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామాల్లో ఎవరూ కూడా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా ఉండేలాగా ప్రజలకు అవగాహన కలిగించడంతోపాటు, చెత్తను తొలగించే విషయంలో కూడా పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ చూపి గ్రామాలను అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంలో కృషి చేయాలని సూచించారు.ఒక్క వేగివాడ గ్రామంలోనే కాకుండా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని 85 గ్రామాల కూటమి నాయకులు, అధికారులు కూడా తమ గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పంచాయతీ, సచివాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఏలూరు జిల్లా,టి.నరసాపురం మండలం,వల్లంపట్ల శివారు మల్లుకుంట గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 294-1లో 242 చదరపు గజాల ఖాళీస్థలాన్ని కొనుగోలు చేసాను.ఈఆస్తిని గురజాల శ్రీలత, భర్త వీరవెంకటరావు అనునేను శ్రీఆచంటసూర్య నారాయణ, తండ్రిసీతారామన్న నుండి 18-09-2008 తేదీన చింతలపూడిలోని సబ్‌రిజిస్టార్ ఆఫీస్‌రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 3038/2008 కింద కొనుగోలు చేశాను.పైన పేర్కొన్న సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1859/1990 చింతలపూడిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నుండి 29-11-1990 తేదీగల నా ఒరిజినల్ సేల్ డీడ్ లింక్ డాక్యుమెంట్‌ను పొంది ఉన్నాను.అయితే నేను 05-05-2025న మల్లుకుంట గ్రామం నుండి టి.నరసాపురంకు మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్నప్పుడు ఈఒరిజినల్ డాక్యుమెంట్ పడిపోయాయి. ఎంత వెతికినా నాఅసలు డాక్యుమెంట్ దొరకలేదు. కనుక డాక్యుమెంట్ దొరికినవారు ఈక్రింది చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు

**గురజాల శ్రీలత,**

భర్త వీర వెంకటరావు,

మల్లుకుంట గ్రామం,టి.నర్సాపురం మండలం,

ఏలూరు జిల్లా సెల్ : 8790826019

# ఆపరేషన్ సింధూర్ అభినందనీయం

– అసువులు బాసిన మురళీనాయక్‌కు ఘన నివాళి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** భారత జవాన్లకు భారతీయులందరూ అండగా ఉండాలని, పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్న భారత జవాన్లు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. సత్య సాయి జిల్లా కల్లి తండాకు చెందిన యవ జవాన్ మురళీ నాయక్ వీర మరణాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదనీ, ఆపరేషన్ సిందూర్‌లో శత్రు మూకలతో పోరాడి జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో వీర మరణం పొందిన మురళీ నాయక్‌త్యాగం భారతదేశానికి గర్వకారణం అన్నారు. దేశ రక్షణ కోసం అసువులు బాసిన ఈ అమర జవాన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. వీరి తల్లిదండ్రులు జ్యోతి బాయి,శ్రీరామ్ నాయక్ ఇతర కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి త్యాగం వర్ణించలేనిది, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా ఉంటుందనీ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

## నర్సింగ్ సేవల మాతృమూర్తి ఫ్లోరెన్స్ నైటింగేల్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** నర్సింగ్ సేవల మాతృమూర్తి ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని స్దానిక తాడేపల్లిగూడెం గాంధీ బొమ్మ సెంటర్ లోని జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత దత్తు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ యువ నాయకుడు బొలిశెట్టి రాజేష్ ఫ్లోరెన్స్ నైటింగెల్ విగ్రహానికి పూలమాలలు వేసి కొవ్వొత్తు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి స్టాప్ నర్సులకు శాలువాలు కప్పి సన్మానం చేసి,జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ ఓపిక, సహనం, ఓదార్పుకు ప్రతీక నర్సింగ్ వృత్తి అన్నారు. ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలిగా ప్రపంచవ్యాప్తంగా లేడీ విత్ ది లాంప్ గా గౌరవిస్తూ పిలుచు కునే లారెన్స్ నైటింగేల్ ఆధునిక నర్సింగ్ పునాది తత్వవేత్తగా ఘనత పొంది, ఆమె పేరు ఆ వృత్తికి పర్యాయపదంగా మారిందనీ రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తు భరత్,దత్తు లక్ష్మణ్, సువర్ణ, ఆశ,బీసీ నాయకులు నీలపాల దినేష్ యాదవ్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల వికాసంపై అవగాహన



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని దొరసాని పాడు గ్రామంలో శుక్రవారం కిశోర బాలికల వికాసంపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్ అధ్యక్షతన విద్యార్థినులకు గ్రామంలోని యువతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మీ రాజ్యం మాట్లాడుతూ కిషోర బాలికల వ్యక్తిత్వ వికాసం వృద్ధి చెందేలా అందరూ సమిష్టిగా కషి చేయాలని పిలుపునిచ్చారు.ఇందులో వ్యక్తిగత ఆరోగ్యం, రక్త హీనత, మహిళా అక్రమ రవాణా,లింగవివక్ష, బాల్య వివాహాలు నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను వారువివరిం చారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను అంగన్వాడీ వర్కర్లు తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎఎన్ఎం'అంగన్‌వాడీలు ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి





– ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర స్వామివారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. గోవింద నామస్మరణతో స్థానికఆర్‌ఆర్‌పేట ప్రాంతంమారుమ్రోగింది.శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో 36వవార్షిక నవాహ్నిక బ్రహ్మోత్సవ సహిత చతుర్వేద హవన ప్రయుక్త విమాన సుదర్శన కలశ ప్రతిష్ఠోత్సవం, మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 3వ తేదీ నుండి ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.దీనిలో భాగంగా శుక్రవారం విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం,చతుఃస్థానార్చన తదితర వైదిక క్రతువులను వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం ఆలయ విమాన సుదర్శన శిఖర ప్రతిష్టా కార్యక్రమం ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, నగర ప్రముఖులు పాలడుగు రాజేంద్ర ప్రసాద్,రమాదేవి దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు.తొలుతవారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ 36 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఆలయ విమాన సుదర్శన శిఖర ప్రతిష్ట, కుంభాభిషేక కార్యక్రమాల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జ్యోతి దంపతులు, మాజీ ఛైర్మన్ కొంపల్లి తాయారు, మాజీ ధర్మకర్త ఈతకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో సమస్యలు సచివాలయ సెక్రటరీలే పరిష్కరించాలి : కమిషనర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని వార్డుల నుండి వస్తున్న సమస్యలు సంబంధిత సచివాలయాల సెక్రటరీలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. శుక్రవారం సచివాలయాల సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పట్టణంలో 15 సచివాలయాలు ఉన్నాయని ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజల స్థానిక సమస్యలు అక్కడే పరిష్కారం అవ్వాలని వార్డు సచివాలయంలో ప్రతి రోజు తప్పనిసరిగా వారికీ కేటాయించిన వర్కింగ్ చార్ట్ ప్రకారం విధులు చేపట్టాలని ఆదేశించారు.వార్డ్ సచివాలయం లాగిన్ లో నమోదు అయ్యే ఫిర్యాదులు దరఖాస్తులు నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావల్సిందేనని లేకుంటే సంబందిత సెక్రెటరి లదే భాద్యత అని అన్నారు. ప్రతి సెక్రెటరి విధులకు సక్రమంగా హాజరు అవ్వడం నిర్దేశిత సమయం విధుల్లో ఉండాలన్నారు. అడ్మిన్ సెక్రటరీలు సక్రమంగా పని చేయాలన్నారు. పట్టణంలో వార్డు ప్రజలు ఉపయోగపడే సర్వేలు త్వరగా చేయాలి అన్నారు. సచివాలయ సిబ్బంది తమ పరిధిలో పారిశుధ్య పనులు కూడా తనిఖీ చేయాలనీ ప్రజలు తడి, పొడి చెత్త విభజన చేసి ఇవ్వడం కార్మికులు నూరు శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరగాలి అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## పలు గ్రామాలలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధిలో పలు గ్రామాలలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు నూజివీడు టౌన్ టీడీపీ అధ్యక్షులు, ఆగిరిపల్లి మండల టిడిపి గ్రామ కమిటీల ఎన్నికల పరిశీలకులు మలిశెట్టి జగదీష్, మాజీ కౌన్సిలర్ కృష్ణ తెలిపారు. మండల పరిధి ఈదులగూడెం గ్రామంలో శుక్రవారం గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడుగా దండిబోయిన శ్రీనివాసరావును,ఉపాధ్యక్షులు గా పెనుముచ్చు ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి గా ఆరేపల్లి బసవయ్య లను ఏకగ్రీవంగా ఆమోదంతో వీరిని గ్రామ టీడీపీ కమిటీ సభ్యులుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్స కేంద్రానికి ఉచిత మందులు అందజేత



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాణదాన ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉచిత ప్రథమ చికిత్స కేంద్రానికి శ్రీశైల భక్త సేవా సమితి తెనాలి కార్యకర్త ఎం వి సాంబ శివ రావు సహకారాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి వైశాఖమాస తిరు కళ్యాణ మహోత్సవాలు విచ్చేసే భక్తులకు నడకదారి విచ్చేసే భక్తుల చికిత్స కొరకుసుమారు 3000వేల మంది భక్తులకి సరిపడా ఉచిత మందులు ను విరాళముగా అందజేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం సముక్త కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిఎన్ వి సత్యనారాయణ మూర్తి మరియు ప్రథమ చికిత్స వైద్యులు డాక్టర్ ఆర్ రాజేంద్ర ప్రసాద్ ఉచిత మందులు దాత ఏవి సాంబశివరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పేదల ఇళ్లు జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలి





**– లక్ష్యాలు పూర్తి చేయకపోతే చర్యలు : మంత్రి పార్థసారథి**

**– ఇంటి స్థలం ఇంకా స్వాధీనం కానివారికి 3 సెంట్లు మంజూరు**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గంలో పేదలకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణ పనులు జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నూజివీడు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణ ప్రగతిపై హౌసింగ్,డ్వామా,ఆర్‌డబ్ల్యూఎస్,డిఆర్‌డిఏ,ఏపీ ఇపిడిసిఎల్,సర్వే, మెప్మ, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహశీల్దార్లు, యంపిడివోలు తదితరులు. అధికారులతో మంత్రి పార్థసారథి సమీక్షించారు.ఈసందర్భంగా మంత్రిపార్థసారథి మాట్లాడుతూ అర్హుడైన ప్రతీ పేదవాడికి స్వంత ఇంటిని మంజూరు చేస్తామన్నారు. వేసవి సమయం నిర్మాణ పనులకు అనుకూలమైనదని ,కావున పేదలకు స్థలం మంజూరుచేసి,ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఇళ్లను జూన్ నెలాఖరు నాటికి పూర్తిచేసి గృహ ప్రవేశాలు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ సమయంలో గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఇళ్ల కోసం 2 సెంట్లు భూమి మంజూరు చేసి, ఇంకా భూమిని లబ్దిదారులకు భూమిని స్వాధీనం చేయని వారికి, కొత్తగా నిబంధనల ప్రకారం 3 సెంట్లు భూమిని ఇళ్ల నిర్మాణం కోసం మంజూరు చేయాలనీ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక, సబ్సిడీ పై సిమెంట్,వంటి నిర్మాణ సామాగ్రి గురించి లబ్దిదారులకు తెలియజేసి, ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసేలా లబ్దిదారులను ప్రోత్సహించాలన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు గృహ నిర్మాణం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

నియోజక వర్గంలోని నాలుగు మండలాలతో పాటు నూజివీడు పట్టణంలో నిర్మించే గృహ నిర్మాణాల ప్రగతి పనులపై ఒక్కొక్కటిగా అధికారులతో మంత్రి సమీక్షిస్తూ పనులు పురోగతిపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి,స్మరణ్ రాజ్,హౌసింగ్ అర్బన్ ఎస్‌ఈ ఎం.కృష్ణయ్య,గృహనిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి.వి.సత్య నారాయణ, డిఆర్‌డిఏపిడి ఆర్.విజయరాజు, అర్ డాబ్ల్యూఎస్ ఎస్‌ఈ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు,ఇతర ప్రభుత్వ అధికారులు , వర్క్ ఇన్స్పెక్టర్లు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు బాగా చదువుకోవాలి



**పెనుమంత్ర,మేజర్ న్యూస్:** మార్టేరు తోకపేట సెంటర్ నందు జరిగిన కిశోరి వికాసం వేసవికాల శిక్షణా కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ మేడం బి.సుజాతరాణి పాల్గొని కిశోరి బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుని ఆర్థిక,స్వావలంబన స్వాతంత్ర్యం సాధించాలని ఆకాంక్షించారు బాల్యవివాహాలు చేసుకోరాదని, ఎవరికయినా బాల్యవివాహాలు జరిపిస్తున్నట్లయితే సమాచారం నేరుగా విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులకు గాని,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి తెలియపరచాలన్నారు బాలికలు అందరూ పోషకాహారం తీసుకుంటూ, ఆరోగ్యంగా ఉండాలని, ఆత్మ విశ్వాసంతో జీవించాలని తెలియచేసారు,ఈకార్యక్రమంలో సి.డి.పి.వో ఏ.కృష్ణకుమారి,నోడల్‌ఆఫీసర్ పి.విజయ లక్ష్మి సూపర్ వైజర్ టి.పోశమ్మ, ఏఏ ఎన్‌ఎం బి.సుజాత, విఓ డి.దుర్గాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## ఐస్ ఫ్యాక్టరీ ప్రారంభించిన మాజీ మంత్రి కొత్తపల్లి



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కేపీ పాలెం గ్రామంలో వలవల కుమార్ ఏర్పాటుచేసిన ఐస్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మేళం బన్ను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ సింధూర్ కొరకు మాక్ డ్రిల్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ కొరకు హాస్పిటల్స్‌లో మాక్ డ్రిల్ హాస్పిటల్ వైద్యులకు స్టాఫ్ అందరికి డా.రాజేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, స్టాఫ్ అందరూ ఆపరేషన్ సింధు కొరకు హాస్పిటల్స్ మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారు.మాక్ డ్రిల్ అనంతరం డా రాజేష్ మాట్లాడుతూ ఆసుపత్రులలో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇన్సిడెంట్ కమాండ్ గ్రూప్,ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్‌లో హెచ్ ఆర్ డిపార్ట్మెంట్,బయో మెడికల్ ఇంజనీర్,ఫార్మసీ, ల్యాబ్,డైట్ సప్లయర్, సెక్యూరిటీ ,వేస్ట్ మేనేజ్‌మెంట్,ఆసుపత్రులలో ఇన్ఫెక్షన్ కంట్రోల్ అందుబాటులో ఉండాలన్నారు. టైం24 గంటలు గడియారం వారీగా నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగింది ,నోడల్ ఆఫీసర్లను (3 షిఫ్ట్‌లు, ప్రతి షిఫ్ట్‌కు ఒక వ్యక్తిని కేటాయించడం జరిగిందని,అత్యవసర సిబ్బందికి ట్రామా కేర్ శిక్షణ ఇవ్వడం జరిగింది. సామూహిక ప్రమాదాలకు ట్రయజ్ చికిత్స గదులు ఏర్పాటు చేయడం జరిగింది, మాస్ క్యాజువాలిటీలు – అవసరమైతే సమీపంలోని పాఠశాలలు, హెూటళ్ళు,ఆడిటోరియం,ప్రజాప్రదేశాలను ఉపయోగించుకోవడానికి ప్రతి ఒక్కరికీ సోషల్ మీడియా ద్వారా అవగాహనన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ సిఎస్‌ఆర్‌ఎంఓ సంతోష్ కుమార్,రాజేశ్, మారుతి, .గరీమా, నవీన్, భారతి, నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి, హెడ్ నర్స్ సౌదామణి, రాజేశ్వరి, ఐసిటిసి హెల్త్ కౌన్సిలర్ జేసు ప్రసాద్ బాబు, స్టాఫ్ నర్సులు,పారమెడికల్ సిబ్బంది, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సభ్యులు, సానిటేషన్ సిబ్బంది, జిడిఏ సిబ్బంది, సెక్యూరిటి తదితరులు పాల్గొన్నారు.

## విజయరాయిలో ఘనంగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం, విజయరాయి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర వేణు గోపాల స్వామి వార్ల తిరు కళ్యాణం మహెూత్సవం,బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులు నుండి అంగ రంగా వైభవంగా జరుగుతున్నాయి.ఈనెల 7వ తేదీ బుధవారం నుండి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం రాత్రి స్వామివారి తిరు కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్తలు పి.బి. రంగరాజన్, రమణి దంపతులు, శ్రీనివాస క్రిష్ణ, వీణా దంపతులు, ఆలయ అర్చకులు రంగన్నాధన్,వేణు గోపాల చార్యులు, హైదరాబాద్ పి.బిఅయ్యంగార్ లక్ష్మి దంపతులు, ఎం.శ్రీరామ్ చూడామణి దంపతులు, కె.వి. రఘు, పలువురు ప్రముఖులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్నారు.

## దంపతులు మధ్య విభేదాలు – ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు



**పోలవరం,మేజర్ న్యూస్ :** పోలవరం మండలంలో భార్యాభర్తల మధ్య విభేదాలు శుక్రవారం ఒక యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడానికి కారణమయ్యాయి. పోలవరం ఎఎస్‌ఐ కె నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం పోలవరం మండలం పట్టిసీమ పంచాయతీ వీరభద్రపురానికి చెందిన మసకపల్లి నాగభూషణం(21) అనే యువకుడికి గత కొన్నిరోజులుగా కుటుంబంలో భార్యతో కలహాల నేపథ్యంలో ఇరువురి మధ్య గొడవలు పొడచూపాయి. దీంతో భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. ఆమె కాపురానికి రాకపోవడం పట్ల మనస్థాపానికి గురైన నాగభూషణం రాత్రి తన ఇంటిలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి : దాడులు అరికట్టాలి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని పత్రికా స్వేచ్ఛను కాపాడాలని బుట్టాయిగూడెం ప్రెస్ క్లబ్ నాయకులు కోడూరి ఆనంద్ రావు,, తలారి దాసు కోరారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ చలపతిరావుకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై అక్రమంగా సోదాలు చేయడం బాధాకరమైన విషయం అన్నారు. ఇటీవల అనేక సంఘటనలు జరుగుతున్నాయని అయినప్పటికీ జర్నలిస్టులకు రక్షణ కల్పించకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పత్రికా స్వేచ్ఛను కాపాడి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధుబాబు కట్టా, జక్కుల దాసు, శీలం కృష్ణమోహన్, పాముల మురళి తదితరులు ఉన్నారు.

# 12న కాకినాడలో మాలల మహారణభేరికి తరలి రావాలి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** స్వర్గీయ పి.వి.రావు73వ జయంతి సందర్భంగా కాకినాడలో 12 తేదీ సాయంత్రం మూడు గంటలకు మెక్లారిన హైస్కూల్ గ్రేచిండ్‌లో ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల మహా రణభేరి కార్యక్రమం సంబంధించు బ్రోచర్ ను శుక్రవారం విడుదల చేశారు. భవిష్యత్‌లో ఈ రాజకీయపార్టీలు చేస్తున్న కుట్రను,అన్నా, తమ్ములుగా కలిసున్నటువంటి మాల, మాదిగలను విడగొట్టి ఈ దేశంలో ఉన్నటువంటి దళితుల అభివృద్ధిని అడ్డుకొని,భవిష్యత్ తరాలకు రాజకీయనంగా, ఆర్థికంగా దెబ్బతీయ్యాలని చేస్తున్న కేంద్ర,ఉభయ తెలుగు రాష్ట్రాలు కుట్రలను అడ్డుకొని,భవిష్యత్‌తరాలకురిజర్వేషన్ పలాలు అంది,దళితుల కోసం డా.బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో ఏ హక్కులైతే పొందుపరచారో వాటికోసం అలుపెరగని పోరాటం చెయ్యాలని పి.వి.రావు మాలమహానాడు జాతీయ్య అధ్యక్షులు పి.వి.రావు బావమరిది పండు.అశోక్ కుమార్,రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు. సూర్యా వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగేమాలలమహారణభేరి కార్యక్రమానికి మాల మేధావులు,మాల ప్రజాప్రతినిధులు,విద్యార్థులు,మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని పి.వి.రావు మాలమహానాడు జే.ఏ.సి కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు.సూర్య వరప్రసాద్ రావు,రాష్ట్ర కార్యదర్సులు కొర్రపాటి. వీరాస్వామి, లీగల్ అడ్వైజర్ బండి.సుందర్ రామూర్తి,వర్ధనపు.ఆనంద్ రాజు,పశ్చిమగోదావరి జిల్లా మీడియా అధ్యక్షుడు దేవ.రాజేష్,వర్ధనపు.సురేష్,పెదపాటి. పెద్దిరాజు,బొందా.బుజ్జిబాబు,ఉటాల.చిట్టిరాజు,పిల్లి.శ్యామ్, వడ్లమూడి. ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం : సహాయ లేబర్ కమిషనర్ ఆకన లక్ష్మి






**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల నుండి రక్త సేకరణలో భాగంగా శుక్రవారం లేబర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపులు భీమవరం, తణుకు నరసాపురం రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్లో బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ జరిగినవి. పై బ్లడ్ డొనేషన్ క్యాంపు లందు కార్మికుల శాఖ ఉద్యోగస్తులు వివిధ పరిశ్రమల నుంచి కార్మికులు షోరూమ్ నుంచి ఉద్యోగస్తులు,వాలంటరీగా ఈ రక్తదాన శిబిరంలో కార్మిక శాఖ ద్వారా పాల్గొన్నారు. జిల్లా సహాయ లేబర్ కమిషనర్ ఆకన లక్ష్మి రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ భీమవరం నందు రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు.సుమారుగా 80 మంది రక్తదానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం అని ఆరోగ్యవంతులందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని మీరిచ్చే ఒక యూనిట్ రక్తం ముగ్గురికి ప్రాణాలు కాపాడుతాదని తెలియజేశారు. ఈ రక్తదానం సమయంలో డాక్టర్ ఎం ఎస్ వి భద్రిరాజు చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైట,సహాయ లేబర్ కమిషనర్ బ్లడ్ డొనేషన్ చేసిన దాతలకు, ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరిగింది.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తూర్పు విప్పర్రు టీ డి పి నాయకులు సాకా రామాంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని తూర్పు విప్పర్రులో ఏర్పాటుచేసిన కిశోర్ బాలికల అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. చిన్నవయస్సులో వివాహాలు చేయడం వలన బాలికలు అనారోగ్యం పాలవుతారని చెప్పారు. దీనిపై ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని చెప్పారు ఎవరైనా బాల్య వివాహలకు ప్రోత్సాహించినా, వివాహ ప్రయత్నాలు చేసినా కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడదని తెలిపారు. బాల్య వివాహల నిరోధంపై ఆరోగ్య సిబ్బంది సేవలు ప్రశంసనియమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వల్లూరి సుజాత, వార్డు మెంబర్ సాకా సుజాత, ఏ ఎన్ ఎమ్ లు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి





**– శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామిజీ అభిభాషణ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సమస్త సృష్టిని నడిపించే చైతన్య స్వరూపమే భగవత్ తత్వమని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిజీ అభిభాషించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక ఆర్‌ఆర్ పేట శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో సుదర్శన కలశ ప్రతిష్ఠోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,క్రతువును ఆధ్యాత్మిక వాతావరణంలో ముందుకు నడిపించారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, పాలడుగు రాజేంద్ర ప్రసాద్, రమాదేవి దంపతులు ఆలయ విమాన సుదర్శన శిఖర ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామచంద్రరావు పేటలో కొలువైయున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శుక్రవారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిజీ ఆలయానికి విచ్చేయడంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిజీ,ఎమ్మెల్యే బడేటి చంటి,మీనా దంపతులు, నగర ప్రముఖులు పాలడుగు రాజేంద్ర ప్రసాద్, రమాదేవి దంపతులు ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత చిన జీయర్ స్వామిజీకి ఆలయం వద్ద అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విమాన సుదర్శన శిఖర ప్రతిష్ట, మహాకుంభాభిషేకం అనంతరం స్వామిజీ భక్తులనుద్దేశించి అభిభాషణ చేశారు. గత 36 సంవత్సరాలుగా ఆర్‌ఆర్‌పేట శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం, అనుగ్రహం పొందుతోన్న భక్తులంతా ధన్యులని అన్నారు.స్వామి ప్రేరణతో వివిధ సేవాకార్యక్రమాలకు పునరంకితమైన వారు మరింత ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, జ్యోతి దంపతులు, మాజీ చైర్మన్ కొంపల్లి తాయారు, మాజీ ధర్మకర్త ఈతకోట శ్రీనివాసరావు, పూజారి నిరంజన్, బికెఎస్‌ఆర్ అయ్యంగార్, కె.కృష్ణమాచార్యులు, డాక్టర్ ముక్కామల పార్ధసారధి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో అన్న సమారాధన ప్రారంభించిన సాయిబాలాజీ



**యలమంచిలి,మేజర్ న్యూస్ :** భారతత దేశం భిన్నత్వంలో ఏకత్వం గల దేశ మని అటువంటి దేశంలో ఆయా మతాలకు చెందిన భక్తులంతా ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలని పాలకొల్లు నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ గుడాల గోపి తనయుడు గుడాల సాయి బాలాజీ అన్నారు. యలమంచిలి మండలం అబ్బరాజుపాలెం గ్రామంలో గుబ్బలవారిపాలెం రామాలయంలో జరుగుతున్న అన్న సమారాధనలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు.భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కామిశెట్టి సాయిబాబు గాడి దుర్గాప్రసాద్,గుబ్బల మణికంఠ,గుడాల సురేష్,కుక్కల బాలచంద్రన్, పోలుకొండ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 20 సమ్మెను జయప్రదం చేయండి




**యలమంచిలి మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలపై ఈనెల 20న నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జి పిలుపునిచ్చారు. యలమంచిలి మండలం కట్టుపాలెం గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో శుక్రవారం ఆయన సమావేశం అయ్యారు.

## జూలై 5కి జాతీయ లోక్ అదాలత్ వాయిదా



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** నేడు జరగవలసిన జాతీయ లోక్ అదాలత్ జూలై 5కు వాయిదా పడినట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్,10వ అధనపు జిల్లా న్యాయమూర్తి ఎ. వాసంతి తెలిపారు. రాష్ట్ర ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి అందిన ఉత్తర్వులు ప్రకారం జూలై 5న నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈవిషయాన్ని గమనించి న్యాయవాదులు, కక్షిదారులు ,పోలీస్ అధికారులు తమ కేసులను జూలై 5వ తేదీన రాజీ చేసుకొనుటకు సంసిద్ధం అవ్వాలని అన్నారు. ప్రతిరోజు ఉమ్మడి జిల్లాల శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ సమక్షంలో భార్య భర్తల కుటుంబ తగాదాలను గూగుల్‌మీట్ ద్వారా నిర్వహిస్తున్న కౌన్సలింగ్‌ను కక్షిదారులు ఉపయోగించుకోవాలని 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి ఎ.వాసంతి పత్రికలకు తెలిపారు.

## నేటి నుంచి జగన్నాథ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుండి 14 వరకు నిర్వహించనునట్లు ఆలయ ఇవో సింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. వైభవంగా సాగే ఈ బ్రహ్మోత్సవాలకు 10న స్వామి వారిని పెండ్లి కుమారుని చేయుట , 11న కళ్యాణ మహోత్సవం,12న రథోత్సవం, 15న అఖండ అన్నసమా రాధనతో ఉత్సవాలు ముగుస్తాయని పలు ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఈవో వివరించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు మెరుగైన వసతి గృహాలు





**– రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరులోని ప్రభుత్వ వైద్యకళాశాల విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి గృహాలు నిర్మించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. ఏలూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో, ఆయుష్మాన్ భారత్ విభాగం వద్ద, సాంఘిక సంక్షేమ వసతి గృహాల సముదాయాల వద్ద ప్రభుత్వ వైద్యకళాశాల భవనాల నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,రాష్ట్ర వైద్యవిద్య సంచాలకులు డా.నరసింహం, అసిస్టెంట్ సంచాలకులు వెంకటేష్, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), వివిధ శాఖల అధికారులతో కృష్ణబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ కృష్ణబాబు మాట్లాడుతూ రానున్న రోజులలో వైద్య కళాశాలలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, వివిధ వైద్య విభాగాలలో స్పెషలిస్ట్ కోర్సులు 750 మంది పైగా విద్యార్థినీ విద్యార్థులు అభ్యసిస్తారని, ఆ సామర్ధ్యానికి తగిన విధంగాప్రస్తుతం ఉన్న భవనాలకు అదనంగా హాస్టల్ భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు వెంటనే పంపాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.మాలిని,డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్,ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,ఎస్సి కార్పొరేషన్ ఈడి ముక్కంటి, వైద్యారోగ్య శాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్,ఎస్ఈ బలరాంరెడ్డి, ఈఈ రాజబాబు, ఏలూరు తహసీల్దార్ శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్‌కు అప్పల నాయుడు నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. దేశ రక్షణలో వీర మరణం పొంది భరతమాత ఋణం తీర్చుకున్న నిజమైన దేశభక్తుడు, భారత త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా నిలబెట్టేందుకు ఆయన చూపిన ధైర్యం త్యాగం మరిచిపోలేనిది. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున ఘన నివాళు లర్పించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దేవుడు వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుడు మురళి నాయక్

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** దేశం కోసం తన ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా అర్పించిన ధీరుడు మురళి నాయక్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.భారత నియంత్రణ రేఖ వద్ద జరిగిన యుద్ధభూమి లో మురళి నాయక్ అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించారని కొనియాడారు. విపత్కర పరిస్థితులలో పోరాడుతున్న సమయంలో ఎదురైన ప్రతికూల పరిస్థితులలో కూడా వెనుకాడకుండా ముందుకు సాగిన ధైర్యశాలి అన్నారు. వీరుడిగా దేశం కోసం చేసిన త్యాగం పట్ల గర్వంగా ఉందన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన తెలుగు బిడ్డ కోసం ప్రతి భారతీయుడు గర్వపడే సమయం అన్నారు. మురళి నాయక్ చేసిన త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

# దళారుల ప్రమేయం లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మకం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా రైతు సేవాకేంద్రాల ద్వారా సంబంధిత సిబ్బంది ట్రక్ షీట్ లో నమోదు చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నారని జిల్లా పౌర సరఫరాల మేనేజరు పి.ఎస్.ఆర్. మూర్తి తెలిపారు. జిల్లాలో ఉన్న రైతులు వారి సమీపంలోని రైతు సేవాకేంద్రాల ద్వారా వారు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వారు నిర్ణయించిన ఈ పంటలో నమోదైన రైతుల ధాన్యాన్ని విక్రయించడానికి వీలుపడుతుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని రైతు సేవాకేంద్రాల ద్వారా ఇంతవరకు 57,50,574 గోనె సంచులను రైతులకు సరఫరా చేసి రూ.501.81 కోట్ల విలువైన 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 17,512 మంది రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలుచేయడం జరిగిందన్నారు.

ఇందుకు సంబంధించి ఇంతవరకు రూ.398.52 కోట్లు రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. రైతు సంఘాలు, రైతుల విజ్ఞప్తుల మేరకు జిల్లాకు 2.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంకొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు.

# 200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం - 5 లీటర్లు సారాస్వాధీనం



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :**జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల జీలుగుమిల్లి మండలంలో కామయ్యపాలెం గ్రామంలో సారా తయారీకి సిద్ధముగా వున్నా 200 లీటర్లు పులిసిన బెల్లపు ఊటలను ధ్వంసం చేసి 5 లీటర్లు సారాని స్వాధీనం చేసుకున్నారం. నిరిబత్తుల శ్రీనివాసరావు అనే వ్యక్తి పై కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది పాల్గొన్నారని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు.

# 10లోపు ఎస్‌సి కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** యస్.సి కార్యాచరణ ప్రణాళికలో ఓబిఎంఎస్ పోర్టల్‌లో లబ్దిదారులు ధరఖాస్తులు నమోదు చేసుకోవాలని ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి చెప్పారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కార్పోరేషన్ కార్యాలయంలో లక్ష్యాలు పూర్తిచేసేందుకు షెడ్యూల్ కులాలకు చెందిన కుల పెద్దలతో ఆయన సమావేశం అయ్యారు. ఓబిఎంఎస్ పోర్టల్ నందు నమోదైన దరఖాస్తులు సంఖ్య పరిశీలించగా కొన్ని పధకములకు దరఖాస్తులు లక్ష్యము మేరకు నమోదు కాలేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు,మార్గదర్శకాలను ఆయన వివరించారు. యస్.సి కార్యాచరణ ప్రణాళికలో పేర్కొన్న కొన్ని పధకములు లక్ష్యము మేరకు దరఖాస్తులు నమోదు కానందున సదరు పథకాలు లక్ష్యము చేరుకొనుటకు విస్తృత ప్రచారం చేసి వారి ప్రాంతాల్లో ఉన్న చదువుకున్న నిరుద్యోగులకు తెలియజేయవలసినదిగా షెడ్యూల్డు కులములకు చెందిన అసోషియేషన్లు, కుల పెద్దలను ఆయన కోరారు. దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 10వ తేదీన ముగుస్తున్నందున,ఆసక్తి కలిగిన షెడ్యూల్డు కులములకు చెందిన వారు త్వరపడి ఆర్థిక సహాయము కొరకు దరఖాస్తులు https://apobmms.apcfss.in ద్వారా నమోదు చేసుకొనవలసినదిగా ఆయన కోరారు.

# విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

**– జిల్లా,మండల, గ్రామ స్థాయి అధికారులు,సిబ్బంది సిద్ధంగా ఉండాలి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణివిపత్తుల నిర్వహణపైఅవగాహన శిక్షణా తరగతులను శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా, డివిజన్, మండల, స్థాయి అధికారులు, సిబ్బందికి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విపత్తుల కారణంగా జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఈరోజు శిక్షణా తరగతుల ద్వారా తెలియజేయడం జరుగుచున్నదన్నారు. ప్రతి ఒక్కరు ప్రతి అంశాన్ని కూలంకషంగా అర్ధం చేసుకొని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా అవగాహన పొందాలన్నారు. మన జిల్లాలో వరదలు, తుఫానులు, ఉరుములు, మెరుపులు కారణంగా ఏ ఒక్క ప్రాణిని కోల్పోకూడదని,ఉరుములు,మెరుపులకు సంబంధించిన సందేశాలు రాష్ట్ర విపత్తుల శాఖ నుండి ఎప్పటికప్పుడు అందుకోవడం జరుగుచున్నదని, ఇటువంటి సమాచారాన్ని వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న కూలీలు, రైతులు, గొర్రెలు, పశువుల కాపరులు, అలాగే ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వెంటనే చేరే విధంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. ఈ నెల 4న అకస్మిక వర్షాలు కారణంగా నష్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు.ఎవరైనా పిడుగు వలన చనిపోతే ఆ కేసును ఆడిట్ చేయాలని ఆదేశించారన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలను అప్రమత్తం చేయడంలో జాగర్తగా వ్యవహరించాలని, అలసత్వంగా ఉంటే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.జూమ్ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామవార్డుసచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పి.డి డాక్టర్ కెసిహెచ్అప్పారావు, డిపిఓ బి.అరుణశ్రీ, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి బి.శ్రీనివాసరావు,జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య శాఖ సిబ్బంది, డ్వామా శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్,సిసి కెమెరాలు





**– ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి : జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్**

**చింతలపూడి,మేజర్ న్యూస్ :** చింతలపూడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛంద ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. స్టేషన్‌లోనిర్వహిస్తున్న అన్నిరికార్డులను సమీక్షించి, పరిపాలనా విధానాలను మెరుగుపరిచేలా మార్గదర్శకాలు అందించారు. మండల పరిధిలోని ప్రతి గ్రామ సమస్యలను అధికారుల ద్వారా వివరంగా అడిగి తెలుసుకున్నారు. డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ ద్వారా నేరాలను గుర్తించి, ట్రాఫిక్ సమస్యలపై తక్షణచర్యలు తీసుకోవాలి. హైస్కూల్, కాలేజీలు, రద్దీ ప్రదేశాలలో 'శక్తియాప్'పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. మహిళలు, బాలికలు ఈ యాప్ ఉపయోగించడం ద్వారా సురక్షితంగా ఉండేలా వారిలో విశ్వాసం పెంపొందించాలి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై తక్షణ చర్యలు తీసుకొని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నారు. ప్రజలకు సీసీటీవీల వినియోగంపై అవగాహన కల్పించి, స్టేషన్ల పరిధిలోని వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్లు, రహదారులు, ప్రజా ప్రదేశాల్లో సీసీటీవీ ఏర్పాటు చేయాలి అన్నారు. జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర,ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ,ఎస్సై కుటుంబరావు, పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతలపూడి పట్టణంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివకిషోర్ ఈమెగా రక్తదాన శిబిరంలో ప్రజలు చాలా ఉత్సాహంగా పాల్గొని రత్తాన్నిదానంచేసిన దానిపై ప్రజలను అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా రక్తదానం ఎంతో మేలని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఆపద సమయంలో ఉన్నటువంటి ప్రజలకు పునర్జన్మ ప్రసాదించిన వారు అవుతారని ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ప్రోత్సహించాలని తల సేమియా వ్యాధిగ్రస్తులు నిత్యం వారి రక్తం తగ్గిపోవడం వలన మీరిచ్చే రక్తమే వారికి ప్రాణాలను నిలబడదని గ్రహించాలని అన్నారు.

## గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి పిడి పిచ్చయ్యకు ఈఈగా పదోన్నతి



**భీమవరం,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేస్తున్న గజ్జెల పిచ్చయ్యకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నత కల్పిస్తూ రాష్ట్ర గృహనిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని హౌసింగ్ ఇంచార్జ్ పిడి పిచ్చయ్య మర్యాదపూర్వకంగా కలిసి పదోన్నతి విషయాన్ని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిచ్చయ్యను అభినందిస్తూ జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని, మే నెలాఖరు నాటికి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసి,జూన్‌లో గృహ గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదోన్నతి పొందిన గజ్జెల పిచ్చయ్యను గృహ నిర్మాణ సంస్థ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## 20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాల్లోని 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను కొత్తగా చేర్చడం ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తోందని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు జిల్లా కో కన్వీనర్ ఆగోల వెంకట కృష్ణారావు తెలిపారు.ఆదిశేషు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విడనాడాలని డిమాండ్ చేశారు మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా జిల్లాలోని చేతి వృత్తిదారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆదిశేషు, వెంకట కృష్ణారావులు తెలిపారు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం మార్పు పేరుతో కాలరాస్తుందని వారు విమర్శించారు.

# పాడి పంటల అభివృద్దే దేశాభివృద్ధి





**– సబ్సిడి పై ఇచ్చే పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలి**

**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు మండలం యనమందల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా 50 శాతం సబ్సిడీపై పశువుల ధానా,వ్యవసాయ పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు ధానా,పనిముట్లను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా 50శాతం సబ్సిడి పై అందించే ధానా, పచ్చి రొట్ట విత్తనాలు, పిల్లిపిసర, జనుము, జీలుగ, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, రోటవేటర్లు,పవర్ స్ప్రేయర్లు,రైతులుఅందరూసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .50 శాతం సబ్సిడితో ప్రభుత్వం అందించే ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ అభివృద్దే దేశాభివృద్ధి అన్నారు, ఆధునిక వ్యవసాయయాంత్రికశక్తిని అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని మంత్రి కోరారు.ఏలూరు జిల్లాకు 50 శాతం సబ్సిడి పై 1500 మంది రైతులకు సుమారు రూ.4కోట్లతో సబ్సిడితో వ్యవసాయ ఆధునిక యంత్రాలు అందించారన్నారు,మన జిల్లాకు పచ్చి రొట్ట విత్తనాలు సుమారు రూ.7 కోట్లు కేటాయించిందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు,నూజివీడు నియోజ వర్గంలో సుమారు 2425 క్వింటాలు పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సకాలంలో రైతులు వినియోగించుకోవాలని మంత్రి అన్నారు.నా నియోజకవర్గ ప్రజలువ్యవసాయంతో పాటు పాడి,వ్యాపారం లో కూడా ఆర్ధికంగా ఎదగాలనే ఆకాంక్షతో బ్యాంకర్లతో మాట్లాడి ప్రతీ ఒక్క పశువుల పెంపకం రైతులకు ఋణాలు ఇప్పించే బాధ్యత నాది అన్నారు.బ్యాంకర్లు అందించే ఋణాలపై అవగహన కల్పించేందుకు, ఋణాలు పొందేందుకు త్వరలో ఒక అధికారిని నియమిస్తామని అందరూ సద్వినియోగం చేసుకోవలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక అధికారులు, తెలుగుదేశం, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళి నాయక్

**– సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య ,బండి వెంకటేశ్వరరావు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ అని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.భారత నియంత్రణ రేఖ వద్ద పాక్ సైన్యం భారత పోస్టులపై కాల్పులతో విరుచుకుపడిన నేపథ్యంలో వారితో వీరోచితంగా పోరాడి మురళి నాయక్ తీవ్ర బుల్లెట్ గాయాలతో యుద్ధరంగంలోనే వీరమరణం పొందారని తెలిపారు.రాష్ట్రానికి చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ యుద్ధభూమిలో నే ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు.ఆపరేషన్ సింధు పేరుతో పాకిస్తాన్ తో విరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు అందరం మద్దతుగా నిలవాలని కోరారు.దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళికి ఘనంగా నివాళులర్పించారు.మురళి నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## ఊరికి దూరంగా పందుల పెంపకం ఉండాలి

**: కమిషనర్ యేసుబాబు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో గల 1 నుండి 35 వార్డులలో గల పందుల పెంపకం దారులతో శుక్రవారం కమీషనరు యేసుబాబు ఛాంబర్ నందు నిర్వహించారు. వీధులలో పందులు విచ్చలవిడిగా తిరుగుట నిషిద్ధమని, పందులను ఊరికి5 కి.మీ.దూరంగా తరలించి, పెంచవలసినదిగా తెలియ జేయడమైనది. వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రేటరీలు పందుల పెంపకందారుల సర్వేను సక్రమముగా నిర్వహించుటకు పందుల పెంపకందారులు సహకరించవలసినదిగా తెలియజేశారు. పట్టణం పరిశుభ్రంగా ఉంచుటకు పందుల పెంపకం దారులకు కమిషనర్ తగుసూచనలు ఇచ్చారు.ఈ సమావేశ ములో మున్సిపల్‌హెల్త్ ఆఫీసర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పట్టణ ఎరుకుల సేన సేవా సంఘ సభ్యులు హాజరైనారు.

## ప్రత్యేక జాబ్ మేళాలో 21 మందికి ఉద్యోగాలు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఉపాధి,శిక్షణ శాఖ, ఏలూరు ,నేషనల్ కెరీర్ సర్వీస్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఉపాధి కార్యాలయం, ఏలూరులో ప్రత్యేక ఉద్యోగ మేళా నిర్వహించినట్లు జిల్లా ఉపాధి అధికారి సి.మధుభూషణరావు తెలిపారు. ఈ మేళా లో మొత్తం 85 మంది అభ్యర్థులు పాల్గొనగా, వీరిలో 21 మంది అభ్యర్థులు వివిధ సంస్థల కోసం షార్ట్లిస్ట్ చేయబడ్డారన్నారు. ఈ సందర్భంగా జిల్లా నేషనల్ కెరీర్ సర్వీస్ కోఆర్డినేటర్ జి.ప్రవీణ్ కృష్ణ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాల పరంగా యువత ముందంజలో ఉండాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ జాబ్ డ్రైవ్లో శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డైకిన్ ఇండియా, ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్ ఇండియా,అపోలో టైర్స్ లిమిటెడ్, వేరియంట్ ప్రైమరీ స్కూల్, ఎల్ఐసి ఆఫ్ ఇండియా తదితర సంస్థలు పాల్గొన్నాయని, ఈ సంస్థల హెచ్ ఆర్ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది జి.ప్రవీణ్ శ్రీవత్సవ, ఎస్. పావని నాగవల్లి పాల్గొన్నారు.